క్లుప్తంగా

మున్సిపాలిటీ అభివృద్ధే లక్ష్యం



పనులను పర్యవేక్షిస్తున్న వైస్ చైర్‌పర్సన్

హుస్నాబాద్: మున్సిపాలిటీ అభివృద్ధే లక్ష్యమని మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అయిలేని అనిత అన్నారు. పట్టణంలోని కాశీనగర్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణ పనులను శుక్రవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే సతీష్‌కుమార్ సహకారంతో మున్సిపాలిటీలోని ప్రతి కాలనీలో దశలవారీగా సీసీ రోడ్లు, మురుగు కాలువలు నిర్మించి అభివృద్ధి చేస్తామన్నారు. ప్రతిఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



మందులను అందజేస్తున్న వైద్యులు

గజ్వేల్‌రూరల్: పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని గజ్వేల్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ గజ్వేల్ ఏరియా అధ్యక్షుడు దేవదాసు అన్నారు. గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఆశాజ్యోతి కేంద్రంలో శుక్రవారం చిన్నారులకు అవసరమైన రూ.50వేల విలువైన మందులు, పండ్లు, బిస్కెట్లను అందజేశారు. కార్యక్రమంలో కెమిస్ట్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్‌రావు, గజ్వేల్ ఏరియా ప్రధాన కార్యదర్శి యాదగిరి, కోశాధికారి రాజుగౌడ్ పాల్గొన్నారు.

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి ఆహ్వానం



ఆహ్వానపత్రిక అందజేస్తున్న నాయకులు

దుబ్బాకటౌన్: పట్టణంలో ఈ నెల 17న నిర్వహించే రాజబహదూర్ వెంకటరామారెడ్డి విగ్రహ ఆవిష్కరణకు హాజరుకావాలని మండలంలోని రెడ్డి సంఘాల నాయకులు శుక్రవారం హైదరాబాద్‌లో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. అదేవిధంగా ఎమ్మెల్యే రఘునందన్‌రావుతో పాటు బీజేపీ జాతీయ నాయకురాలు డీకే అరుణ, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, మర్రి శశిధర్‌రెడ్డిలకు సైతం ఆహ్వాన పత్రికలను అందజేశారు. కార్యక్రమంలో నాయకులు గుండెల్లి లక్ష్మారెడ్డి, గడీల జనార్దన్‌రెడ్డి, కిష్టంగారి సుభాష్‌రెడ్డి, అమ్మనజీవన్ రెడ్డి, సత్తు శ్రీనివాస్‌రెడ్డి, మల్లారెడ్డి పాల్గొన్నారు.

యూనియన్ అధ్యక్ష ఎన్నికలు ఏకగ్రీవం



అయిలయ్య

కొండపాక(గజ్వేల్): మండల పరిధిలోని దుద్దెడలో ట్రాక్టరు అండ్ జేసీబీ యూనియన్ అధ్యక్ష ఎన్నికలను శుక్రవారం ఏకగ్రీవంగా నిర్వహించారు. అధ్యక్షులుగా దోమల ఐలయ్య, ఉపాధ్యక్షులు వేముల కనుకయ్య, పుట్ట మల్లేశం, ప్రధాన కార్యదర్శి పాషా, కోశాధికారి చిలుముల పర్వ రాములు, కార్యవర్గ సభ్యులు రాజేశ్వర్‌రావు, బాలయ్య, గుండెల్లి ఆంజనేయులు, జగపతి యాదగిరి, చంద్రం, బాలనర్సు, తిరుపతి, స్వామి, రమేష్, శివకుమార్, కాట కరుణాకర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నాయకులు జగపతి ఎల్లం, జక్కుల మల్లేశం, చింతల శ్రీను, ఖాసిం, శ్రీశైలం, కనుకయ్య పాల్గొన్నారు.

న్యాయం చేయాలని బాధితురాలి ధర్నా

అండగా నిలిచిన మహిళా సంఘాలు



ధర్నా చేస్తున్న బాధితురాలు అంజలి

మద్దూరు(హుస్నాబాద్): మండల పరిధిలోని నర్సాయపల్లికి చెందిన బద్దిపిగె శ్రీనివాస్‌రెడ్డి తనను కాపురానికి తీసుకెళ్లకుండా వేధిస్తున్నాడని అతని భార్య అంజలి మూడు రోజులుగా అతని ఇంటి ఎదుట ఆందోళన చేస్తుంది. శుక్రవారం గ్రామానికి చెందిన మహిళా సంఘాలు ఆమెకు మద్దతుగా నిలిచాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనకు మద్దతుగా నిలిచిన గ్రామానికి చెందిన మహిళా సంఘాలతో పాటు గ్రామానికి చెందిన కొందరిపై శ్రీనివాస్‌రెడ్డి పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయడంపై ఆవేదన వ్యక్తం చేశారు. తాను చేస్తున్న ఆందోళనకు రాజకీయ పార్టీలతో సంబంధం లేదన్నారు. తనకు న్యాయం జరిగేవిధంగా అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని కోరారు.

ఠాణా.. ప్రారంభమెప్పుడో?

- భవనం పనులు పూర్తయి ఏడాది
- పోలీస్ సిబ్బందికి తప్పని తిప్పలు



సిద్ధమైన పోలీస్ స్టేషన్ భవనం

కొమురవెల్లి(సిద్దిపేట): పరిపాలన సౌలభ్యం కోసం ప్రభుత్వం నూతన మండలాలను ఏర్పాటు చేసింది. మండలాల ఏర్పాటులో భాగంగా కొమురవెల్లిలో నూతనంగా పోలీస్‌స్టేషన్ నిర్మించేందుకు ప్రభుత్వం 2018లో రూ.1కోటి నిధులను మంజూరు చేసింది. పోలీస్‌స్టేషన్‌కు శాశ్వత భవనం లేకపోవడంతో తాత్కాలికంగా కొమురవెల్లి మల్లికార్జునస్వామి అతిథి గృహంలో ప్రారంభించారు. సినిమా టాకీస్ పక్కన ఖాళీ స్థలంలో పనులు ప్రారంభించి, 2022 మార్చిలో పూర్తి చేశారు.

తప్పని తిప్పలు..

పోలీస్ స్టేషన్ పనులు పూర్తి చేసి ఏడాది గడుస్తున్నా నేటికీ ప్రారంభించకపోవడంతో పోలీసులు, ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొమురవెల్లి మల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాల్లో పోలీసులు కీలకపాత్ర పోషిస్తారు. బ్రహ్మోత్సవాల సమయంలో జిల్లాతో పాటు వివిధ జిల్లాల పోలీసులు స్వామివారి కల్యాణం, అగ్నిగుండాలు, పెద్ద పట్నం తదితర పూజల సమయంలో బందోబస్తు నిర్వహిస్తారు. ప్రస్తుతం ఉన్న పోలీస్‌స్టేషన్ చిన్న అతిథి గృహంలో కొనసాగుతుండడంతో బందోబస్తుకు వచ్చిన పోలీసులు ఇబ్బందులను తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా పోలీస్ ఉన్నతాధికారులు స్పందించి నూతన పోలీస్‌స్టేషన్ భవనాన్ని ప్రారంభించాలని స్థానికులు కోరుతున్నారు.

స్వాధీనం చేసుకోలేదు

నూతన పోలీస్‌స్టేషన్ భవన పనులను గతేడాది మార్చిలో పూర్తయ్యాయి. పోలీసు అధికారులు స్వాధీనం చేసుకోవడంలేదు. భవనాన్ని అప్పగిస్తేనే బిల్లులు చెల్లిస్తామని అధికారులు చెబుతున్నారు.

– శ్రీనివాస్‌రెడ్డి, కాంట్రాక్టర్

త్వరలో ప్రారంభిస్తాం



పోలీస్‌స్టేషన్ భవనంలో ఫర్నీచర్ పనులు అసంపూర్తిగా ఉన్నాయి. వాటిని పూర్తి చేయిందుకు ప్రభుత్వానికి నివేదిక పంపించాం. ఆదేశాలు రాగానే భవనాన్ని ప్రారంభిస్తాం.

– చంద్రమోహన్ యాదవ్, ఎస్‌ఐ

ఏసుక్రీస్తు జీవితం ఆదర్శం

జిల్లా వ్యాప్తంగా గుడ్‌ఫ్రైడేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. ఏసుక్రీస్తు త్యాగాలను స్మరిస్తూ పాస్టర్లు దైవసందేశాన్ని వినిపించారు. చర్చీలను సర్వాంగసుందరంగా తీర్చిదిద్దారు. ఏసు నామస్మరణతో చర్చీలు, పరిసర ప్రాంతాలు మారుమోగాయి. పలు కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



హుస్నాబాద్‌లోని ఓ చర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు



గజ్వేల్‌రూరల్: ప్రార్థనలు చేస్తున్న భక్తులు



చిన్నకోడూరు(సిద్దిపేట): రాముని పట్లలో..

ఆర్టీసీ సేవలపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న ఆర్టీసీ అధికారులు

హుస్నాబాద్‌రూరల్: ఆర్టీసీ సంస్థ అందిస్తున్న సేవలను ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలని డిపో మేనేజర్ వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం పోతారం(ఎస్) గ్రామంలో ఆర్టీసీ సేవలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేయడం ద్వారా తక్కువ చార్జీలతో పాటు సురక్షితంగా గమ్యం చేరుకోవచ్చన్నారు. సరుకులను రవాణా చేయడానికి ఆర్టీసీ సంస్థ అందిస్తున్న కార్గో సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ బత్తిని సాయిలు, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

కొనసాగుతున్న దీక్షలు

జగదేవ్‌పూర్(గజ్వేల్): మండల పరిధిలోని తిగుల్ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారంతో 250 రోజులకు చేరుకున్నారు. ఈ సందర్భంగా తిగుల్ మండల సాధన సమితి సభ్యుడు, సర్పంచ్ భానుప్రకాష్‌రావు మాట్లాడుతూ తిగుల్ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించేవరకు దీక్షలు కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు భూమయ్య, నర్సింహ్మారెడ్డి, మల్లేశం, ఈశ్వర్, బిక్షపతి, కరుణకర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, వెంకట్‌గౌడ్ పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్య



షాజహాన్ (ఫైల్)

దుబ్బాక: దుబ్బాక మున్సిపల్ పరిధిలో ఓ యువకుడు ఉరివేసుకున్నాడు. ఈ సంఘటన శుక్రవారం జరిగింది. స్థానికుల తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. దుంపలపల్లి 5వ వార్డుకు చెందిన మహ్మద్ షాజహాన్ (లల్లు) (25) చికెన్ సెంటర్ నడుపుతున్నాడు. షాజహాన్ చిన్నతనంలోనే తండ్రి మరణించడంతో తల్లి, ఇద్దరు సోదరులతో గ్రామంలో నివసిస్తున్నాడు. శుక్రవారం రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆత్మహత్య చేసుకున్నాడు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

బీజేపీ, కాంగ్రెస్‌లకు స్థానం లేదు

దుబ్బాకటౌన్: బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా తెలంగాణలో ఆ పార్టీలకు స్థానంలేదని ఎంపీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో దుబ్బాక నియోజకవర్గంలోని చేగుంట, నార్సింగ్, దౌల్తాబాద్, రాయపోల్ మండలాలకు చెందిన బీజేపీ, కాంగ్రెస్‌లకు చెందిన 60 మంది కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ సభ్యులు ఎంపీ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గంలో సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావుల కృషితో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో మళ్లీ కేసీఆర్ నాయకత్వంలో అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు.



ఎంపీ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన సభ్యులు

ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు ఆరోగ్య పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. పలుచోట్ల ర్యాలీలు నిర్వహించడంతో పాటు రోగులకు మజ్జిగ, పండ్లు పంపిణీ చేశారు. శీతలపానియాలు మాని సహజ పానియాలను సేవించాలన్నారు. మార్కెట్లో లభ్యమయ్యే నకిలీ ఆహార పదార్థాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



సిద్దిపేటకమాన్: పట్టణంలో అవగాహన ర్యాలీ..



దుబ్బాకరూరల్: ర్యాలీ నిర్వహిస్తున్న గ్రామస్తులు

మారిన పోలీస్ అధికారుల సెల్ నంబర్లు

సిద్దిపేట కమాన్: సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పోలీస్ అధికారులు, పోలీస్ స్టేషన్‌ల సెల్ నంబర్లు మారినట్లు కమిషనర్ శ్వేత ఓ ప్రకటనలో తెలిపారు. మారిన నంబర్లు ఈ నెల 10వ తేదీ సోమవారం నుంచి అందుబాటులోకి రానున్న పేర్కొన్నారు.

పోలీస్ కమిషనర్	8712667300
అడిషనల్ డీసీపీ అడ్మిన్	8712667301
అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్	8712667302
ఏఆర్ అడిషనల్ డీసీపీ–1	8712667303
ఏఆర్ అడిషనల్ డీసీపీ–2	8712667304
సిద్దిపేట డివిజన్:	
సిద్దిపేట ఏసీపీ	8712667310
వన్ టౌన్ సీఐ	8712667311
వన్‌టౌన్ పీఎస్	8712667450
టూ టౌన్ సీఐ	8712667314
టూ టౌన్ పీఎస్	8712667451
త్రీ టౌన్ సీఐ	8712667317
త్రీ టౌన్ పీఎస్	8712667452
సిద్దిపేట రూరల్ సర్కిల్:	
రూరల్ సీఐ	8712667320
రూరల్ ఎస్ఐ	8712667321
రూరల్ పోలీస్ స్టేషన్	8712667453
రాజగోపాల్‌పేట ఎస్ఐ	8712667322
రాజగోపాలపేట పోలీస్ స్టేషన్	8712667456
చిన్నకోడూర్ ఎస్ఐ	8712667323
చిన్నకోడూరు పోలీస్ స్టేషన్	8712667454
బెజ్జంకి ఎస్ఐ	8712667324
బెజ్జంకి పోలీస్ స్టేషన్	8712667455
దుబ్బాక సర్కిల్:	
దుబ్బాక సీఐ	8712667325
దుబ్బాక ఎస్ఐ	8712667326
దుబ్బాక పోలీస్ స్టేషన్	8712667457
మిరుదొడ్డి ఎస్ఐ	8712667327
మిరుదొడ్డి పోలీస్ స్టేషన్	8712667459
భూంపల్లి ఎస్ఐ	8712667328
భూంపల్లి పోలీస్ స్టేషన్	8712667458
గజ్వేల్ డివిజన్:	
గజ్వేల్ ఏసీపీ	8712667330
గజ్వేల్ సీఐ	8712667331
గజ్వేల్ పోలీస్ స్టేషన్	8712667460
గజ్వేల్ రూరల్ సర్కిల్:	
గజ్వేల్ రూరల్ సీఐ	8712667336
బేగంపేట ఎస్ఐ	8712667337
బేగంపేట పోలీస్ స్టేషన్	8712667468
ములుగు ఎస్ఐ	8712667338
ములుగు పోలీస్ స్టేషన్	8712667461
జగదేవ్‌పూర్ ఎస్ఐ	8712667339
జగదేవ్‌పూర్ పోలీస్ స్టేషన్	8712667463
గౌరారం ఎస్ఐ	8712667340
గౌరారం పోలీస్ స్టేషన్	8712667462
మర్కూక్ ఎస్ఐ	8712667341
మర్కూక్ పోలీస్ స్టేషన్	8712667464
తొగుట సర్కిల్:	
తొగుట సీఐ	8712667342
తొగుట ఎస్ఐ	8712667343
తొగుట పోలీస్ స్టేషన్	8712667465
దౌల్తాబాద్ ఎస్ఐ	8712667344
దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్	8712667469
కుకునూరుపల్లి ఎస్ఐ	8712667345
కుకునూరుపల్లి పోలీస్ స్టేషన్	8712667466
రాయపోల్ ఎస్ఐ	8712667346
రాయపోల్ పోలీస్ స్టేషన్	8712667476
హుస్నాబాద్ డివిజన్:	
హుస్నాబాద్ ఏసీపీ	8712667350
హుస్నాబాద్ సీఐ	8712667351
హుస్నాబాద్ ఎస్ఐ	8712667352
హుస్నాబాద్ పోలీస్ స్టేషన్	8712667470
కోహెడ ఎస్ఐ	8712667353
కోహెడ పోలీస్ స్టేషన్	8712667471
అక్కన్నపేట ఎస్ఐ	8712667354
అక్కన్నపేట పోలీస్ స్టేషన్	8712667472
చేర్యాల సర్కిల్:	
చేర్యాల సీఐ	8712667355
చేర్యాల ఎస్ఐ	8712667356
చేర్యాల పోలీస్ స్టేషన్	8712667473
మద్దూర్ ఎస్ఐ	8712667357
మద్దూర్ పోలీస్ స్టేషన్	8712667474
కొమురవెల్లి ఎస్ఐ	8712667358
కొమురవెల్లి పోలీస్ స్టేషన్	8712667475
ట్రాఫిక్ డివిజన్:	
ట్రాఫిక్ ఏసీపీ	8712667409
సిద్దిపేట ట్రాఫిక్ సీఐ	8712667410
సిద్దిపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్	8712667477
గజ్వేల్ ట్రాఫిక్ సీఐ	8712667412
గజ్వేల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్	8712667478
మహిళా పోలీస్ స్టేషన్:	
మహిళా పోలీస్ స్టేషన్ సీఐ	8712667433
మహిళా పోలీస్ స్టేషన్	8712667476
స్పెషల్ బ్రాంచ్ సీఐ	8712667375
స్పెషల్ బ్రాంచ్ ఆఫీస్	8712667380
పోలీస్ కంట్రోల్ రూమ్ సిద్దిపేట	8712667100

భరోసా కల్పించి.. అండగా నిలిచి



బాధిత కుటుంబానికి చెక్కును అందజేస్తున్న నరేష్‌గౌడ్

ములుగు(గజ్వేల్): తమతో పాటు బీఆర్ఎస్ ప్రగతికి బాసటగా నిలిచి హఠాన్మరణం చెందిన ఇరువురు నేతల కుటుంబాలకు ములుగు పీఏసీఎస్ వైస్ చైర్మన్ కుక్కల నరేష్‌గౌడ్ అండగా నిలిచాడు. మండలంలోని శ్రీరాంపూర్ సర్పంచ్ గుంటి లలిత భర్త మల్లేశం ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. అలాగే కొక్కొండ ఉపసర్పంచ్ ఆశెల్లి శ్రీనివాస్‌గౌడ్ గుండెపోటుతో మృతి చెందాడు. ఒక్కో కుటుంబానికి రూ. లక్ష చొప్పున ఆర్థిక సాయం అందజేస్తానని ఇటీవల నరేష్‌గౌడ్ ప్రకటించాడు. శుక్రవారం ములుగులో పీఏసీఎస్ చైర్మన్, ఉమ్మడి జిల్లా డీసీసీబీ డైరెక్టర్ బట్టు అంజిరెడ్డితో కలిసి బాధిత కుటుంబాలకు రూ. లక్ష చొప్పున చెక్కులను అందజేశాడు. ఈసందర్భంగా నరేష్‌గౌడ్‌ను పలువురు బీఆర్ఎస్ నాయకులు అభినందించారు. కార్యక్రమంలో మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు నర్సింహారెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు లింగారెడ్డి, ఉపసర్పంచ్ స్రవంతి కనకేష్, గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్‌చార్జ్ కొమ్ము నవీన్‌కుమార్, నాయకులు శంకర్, వెంకటేష్‌గౌడ్, చంద్రశేఖర్‌స్వామి, బాల్‌నర్సయ్య, ప్రవీణ్, సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం జయప్రదం చేయాలి

వర్గల్(గజ్వేల్): ఈ నెల 9న నిర్వహించనున్న బీఆర్ఎస్ వర్గల్ మండల ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. శుక్రవారం గౌరారం ఫామ్‌హౌజ్‌లో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు వేలూరి వెంకట్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆత్మీయ సమ్మేళనం జయప్రదం చేసేందుకు కృషి చేయాలని సూచించారు. సమావేశంలో జెడ్పీటీసీ బాలూయాదవ్, ఎంపీపీ లతారమేష్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు నాగరాజు పాల్గొన్నారు.

సంస్కార భారతి పురస్కారాలు అందజేత

ప్రశాంత్‌నగర్ (సిద్దిపేట): సిద్దిపేట జిల్లాకు చెందిన కళాకారులు జబర్దస్త్ లక్ష్మీకిరణ్, మాస్టర్ పూర్ణభోదాలకు జాతీయ సాంస్కృతిక సంస్థ సంస్కార భారతి పురస్కారాలు అందించింది. టీవీ రంగయ్య ఆధ్వర్యంలో ప్రతి ఏడాది వివిధ రంగాల్లో రాణిస్తున్న కళాకారులకు ఉగాది పురస్కారాలను అందిస్తోంది. ఇందులో భాగంగా శుక్రవారం షాద్‌నగర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **ప్రభుత్వాస్పత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలి**

సిద్దిపేటజోన్: పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందేవిధంగా మంత్రి హరీశ్‌రావు సిద్దిపేట ఆసుపత్రికి అన్ని వసతులు కల్పించినట్లు మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్స్ అన్నారు. శుక్రవారం 16వార్డులో ఆయన ఇంటింటికి వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయివేటు ఆసుపత్రికి ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రిలో అందిస్తున్న వైద్యసేవలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు మల్లికార్జున్, సాయికుమార్ పాల్గొన్నారు.

◆ **సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన**

సిద్దిపేటజోన్: మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్స్, వైస్ చైర్మన్ కనకరాజులు శుక్రవారం స్థానిక 33 వార్డులో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి హరీశ్‌రావు సహకారంతో సిద్దిపేట మున్సిపాలిటీలో అన్ని వార్డుల్లో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తస్లీమ్‌బేగం, సాయికుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్, హాజీ పాల్గొన్నారు.

◆ **సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత**

కొండపాక(గజ్వేల్): కుకునూరుపల్లి మండలంలోని లకుడారంలో కాయతిస్వామి పేరిట మంజూరైన రూ.60వేల చెక్కును సర్పంచ్ కందూరి కనుకవ్వ, బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు కందూరి ఐలయ్య శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు మేర్గొజు కరుణాకర్‌చారి, కనుగుల చంద్రం, కంకణాల మల్లేశం, పత్తిరి రాము, స్వామి, ప్రదీప్, మైపాల రహీం పాల్గొన్నారు.

◆ **ఆర్థికసాయం అందజేత**

దుబ్బాక: రాయపోల్ మండల కేంద్రానికి చెందిన సంగం సుజాత ఇటీవల క్యాన్సర్‌తో మృతి చెందింది. మృతురాలిది నిరుపేద కుటుంబం కావడంతో విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మామిడి మోహన్‌రెడ్డి బాధిత కుటుంబాన్ని శుక్రవారం పరామర్శించి ఆర్థికసాయంతో పాటు బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతురాలి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో రాయపోల్ మాజీ సర్పంచ్ శ్రీనివాస చారి, బీఆర్ఎస్ నాయకులు మురళి, నరసింహరెడ్డి, జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు.

◆ **సమావేశానికి రావాలని ఆహ్వానం**

దుబ్బాక: ప్రభుత్వం రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర రెడ్డి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ సభ్యులు సందీప్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటుపై శనివారం సిద్దిపేట పట్టణంలో బైరి అంజయ్య గార్డెన్‌లో రెడ్ల ఆత్మీయ సమ్మేళనానికి హాజరుకావాలని కోరుతూ శుక్రవారం దుబ్బాక రెడ్డి సంఘం నాయకులు గుండవెల్లి నర్సింహరెడ్డికి ఆహ్వానపత్రిక అందజేశారు. కార్యక్రమానికి రెడ్డి సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు రమణారెడ్డి, పాల్గొన్నారు.

◆ **రైతులు అప్రమత్తంగా ఉండాలి**

చిన్నకోడూరు(సిద్దిపేట): వాతావరణ మార్పులతో వరి పంటలో తెగులు, చీడపీడలు సోకే అవకాశం ఉందని, రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయశాఖ అధికారి జయంత్‌కుమార్ సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో వరి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి పంటకు సోకిన అగ్గి తెగులు నివారణకు రసాయన మందులు పిచికారి చేయాలని రైతులకు సూచించారు.

◆ **చలివేంద్రం ఏర్పాటు**

మద్దూరు(హుస్నాబాద్): మండల పరిధిలోని సలాఖపూర్ గ్రామంలో అల్‌ఖైర్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సర్పంచ్ వంగ భాస్కర్‌రెడ్డి శుక్రవారం ఎంపీటీసీ ఇర్రి రాజేశ్వర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీధర్, అల్‌ఖైర్ సొసైటీ అధ్యక్షుడు అబ్దుల్ జబ్బార్, ఎండీ హుస్సాం, ఖరామ్ పాల్గొన్నారు.

◆ **ఆంజనేయులు కుటుంబాన్ని ఆదుకుంటాం**

హుస్నాబాద్: పట్టణంలో ఇటీవల క్రికెట్ ఆడుతూ గుండెపోటుతో మృతి చెందిన సుందరగిరికి చెందిన శనిగరం ఆంజనేయులు కుటుంబసభ్యులను ఎమ్మెల్యే సతీష్‌కుమార్ శుక్రవారం ఆస్పత్రిలో పరామర్శించారు. ఆంజనేయులు మృతదేహంపై పూలమాల వేసి సంతాపం తెలిపారు. అనంతరం మృతుడి కుటుంబసభ్యులకు అంత్యక్రియల ఖర్చు నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు.

◆ **హనుమాన్ చాలీసా పారాయణం పూర్తి**

గజ్వేల్‌రూరల్: రామకోటి భక్తసమాజం ఆధ్వర్యంలో తలపెట్టిన హనుమాన్ చాలీసా పారాయణ మహాయజ్ఞం పూర్తయినట్లు ఆ సంస్థ అధ్యక్షుడు రామకోటి రామరాజు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణ శివారులోని కేసరి హనుమాన్ దేవాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రామరాజు మాట్లాడుతూ లోకకల్యాణార్థం హనుమాన్ చాలీసా పారాయణ మహాయజ్ఞంను తలపెట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో కేసరి హనుమాన్ దేవాలయ అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి, పిచ్చయ్య, శ్రీనివాస్, జయసింహారావు, రమేష్, బాల్‌రెడ్డి పాల్గొన్నారు.

◆ **బీఆర్ఎస్ బూత్ కమిటీల ఎన్నిక**

తొగుట(దుబ్బాక): మండలంలోని ఎల్లారెడ్డిపేట, ఘనపురం గ్రామాల్లో బీఆర్ఎస్ బూత్ కమిటీలను ఆ పార్టీ మండల అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎల్లారెడ్డిపేట బూత్ కమిటీ అధ్యక్షులుగా కనికి బయన్న, భాస్కర్, మన్నె కనకరాజు, సోషల్ మీడియా కన్వీనర్లుగా బుర్ర ఎల్లాగౌడ్, మన్నె బాలరాజు, ఘనపూర్ బూత్ అధ్యక్షులుగా మరుపల్లి మల్లేశంగౌడ్, యాటెల్లి గణేష్, సోషల్ మీడియా కన్వీనర్లుగా చెన్నారెడ్డి, రాజిరెడ్డిలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు గోవర్దన్‌రెడ్డి, వెంకటమ్మ, ఎంపీటీసీ స్వామి, రైతుబంధు మండల అధ్యక్షుడు కనకయ్య, ఎఎంసీ డైరెక్టర్లు నరేందర్‌గౌడ్, కిషన్, ఏఎంసీ మాజీ వైస్‌చైర్మన్ పోచయ్య, బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు అరుణ్‌కుమార్, నాయకులు పాల్గొన్నారు.

◆ **పైలేరియా వ్యాధిని నిర్మూలిద్దాం**

నంగునూరు(సిద్దిపేట): బోదకాల వ్యాధి నిర్మూలకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని సర్పంచ్ పంగ కుమారస్వామి అన్నారు. శుక్రవారం పాలమాకుల సబ్‌సెంటర్‌లో ఫైలేరియా వ్యాధిగ్రస్తులకు ఎంఎండీపీ కిట్లు అందజేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఓజాలు, ఏఎన్ఎం రేణుక, ఆశా కార్యకర్తలు బాల్‌లక్ష్మి, కవిత, తదితరులు పాల్గొన్నారు.

◆ **ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి**

సిద్దిపేటరూరల్: ఈ నెల 9న నిర్వహించనున్న బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని సుడా చైర్మన్ రవీందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రాఘవాపూర్ గ్రామంలో ఆత్మీయ సమ్మేళనం కార్యాచరణపై స్థానిక నాయకులతో కలిసి శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శ్రీనివాస్‌రావు, ఉపాధిహామీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బాల్‌రంగం, సీనియర్ నాయకులు చందర్‌రావు, మండలశాఖ అధ్యక్షుడు యాదయ్య, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

◆ **కొనసాగుతున్న ఇంటర్ మూల్యాంకనం**

సిద్దిపేట ఎడ్యుకేషన్: ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనం కొనసాగుతుంది. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన మూల్యాంకన కేంద్రంలో సబ్జెక్టుల వారీగా అధ్యాపకులు జవాబు పత్రాలను మూల్యాంకనం చేస్తున్నారు. ఈ సందర్భంగా కేంద్రం అధికారి, జిల్లా ఇంటర్ విద్యాధికారి సూర్యప్రకాశ్ మాట్లాడుతూ తప్పులు లేకుండా మూల్యాంకనం చేస్తున్నట్లు చెప్పారు. ఈ నెల 9న ప్రారంభంకానున్న బాటనీ, జువాలజీ, హిస్టరీ సబ్జెక్టుల మూల్యాంకనం రెండు రోజులు ఆలస్యంగా ప్రారంభమవుతుందని తెలిపారు. పై మూడు సబ్జెక్టుల అధ్యాపకులు ఈనెల 11న రిపోర్టు చేయాలని సూచించారు.

◆ **ఉద్యమకారుడు యాదగిరికి నివాళి**

కొండపాక(గజ్వేల్): తెలంగాణా రాష్ట్ర సాధన మలిదశ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన కుకునూరుపల్లి మాజీ ఎంపీటీసీ పాల్కంపల్లి యాదగిరి ద్వాదశదిన ఆత్మీయ సంస్మరణ కర్మను శుక్రవారం మృతుడు యాదగిరి కోడలు, సర్పంచ్ దంపతులు పాల్కంపల్లి జయంతినరేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ వేలేటి రోజాశర్మ, రాష్ట్ర ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షులు ఆరెపల్లి మహాదేవ్‌గౌడ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ పిస్క అమరేందర్ పాల్గొని నివాళులు అర్పించారు.